విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం 23 మే 2025
8 పేజీలు

గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల :
గ్రామాలను అధికారులు సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పంచాయతీశాఖలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, గ్రామాల పరిశుభ్రతపై ఓ ప్రవేట్ పంక్షన్ హాల్‌లో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. చెత్త దిబ్బలు, దుర్గంధం వెదజల్లుతున్న గ్రామాలను స్వచ్ఛంగా చేయాలన్నారు. ఇప్పటివరకు గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీ అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడంతోనే గ్రామాలు అపరిశుభ్రంగా మారాయని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రక్షాళన జరగాలి, ఇందుకోసం జూన్ 21వ తేదీ వరకు సమయం ఇస్తాను. ఆ తర్వాత గ్రామాలలో రహదారుల వెంట చెత్త కనిపిస్తే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నేటి నుండి గ్రామసభలు నిర్వహించాలి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. చెరువులలో చెత్త వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా పర్యావరణం దెబ్బతింటుందన్నారు. గ్రామాల రహదారులు, స్మశానాలు, వీధులు చెత్తతో దుర్గంధం వెదజల్లుతున్నాయన్నారు. ప్రజల ఆయుష్ తగ్గిపోతున్నా పంచాయితీ శాఖకు పట్టడం లేదన్నారు. చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించడం ద్వారా ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

యోగా ఉపయోగాలపై అవగాహన కల్పించాలి

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర - ఒంగోలు:
రాష్ట్రంలో నిర్వహించబోతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగా వలన కలిగే ఉపయోగాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్.గోపాలకృష్ణతో కలిసి ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో గురువారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంతోషం, ఆరోగ్యకరమైన సమాజం ఆవిష్కృతమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో నిర్వహించేందుకు చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ దిశగా గ్రామస్థాయిలోనూ అవసరమైన ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో ప్రధానమైన స్థలాల్లో వాల్ పెయింటింగ్స్, తదితర రూపాలలో ప్రజలకు అవగాహన కల్పించి ఈ యోగా దినోత్సవంలో విస్తృతంగా పాల్గొనేలా చూడాలని చెప్పారు. ఈ దిశగా ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలో కనీసం 10 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్ 21 లోగా వివిధ రూపాలలో నిర్వహించే పోటీలలోనూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా ఆయుష్ అధికారి భీమ్ నాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులను నమ్మించి మోసం చేసిన పొగాకు కంపెనీ ప్రతినిధులు

విశాలాంధ్ర - పర్చూరు : రైతులను నమ్మబలికి పొగాకు పండించిన అనంతరం ఇప్పుడు కొనకపోతే ఎలా అని మాజీ మంత్రి వడ్డే శోభానాధీశ్వర రావు పొగాకు కంపెనీలకు సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయశాఖా మంత్రి అచ్చెన్నాయుడు ఇటీవల పొగాకు కంపెనీలతో మాట్లాడినా అది ఇంకా కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో పొగాకు రైతులతో ఆయన మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఆయన మాట్లాడుతూ అందరూ సమిష్టిగా ఉండి పంటలకు గిట్టుబాటు ధరలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఒక్క ఉప్పుటూరులోనే రైతులు 3 వేల ఎకరాల్లో పొగాకు సాగుచేసారని తెలిపారు. ఎకరాకి లక్షా పాతిక వేలు ఖర్చు పెట్టి పంట అమ్ముడుపోక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రైతుల వద్ద ఉన్న పొగాకుని కంపెనీలు వెంటనే కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, జిల్లా కౌలురైతు సంఘం కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షుడు కొండయ్య, రైతు సంఘం నాయకులు మత్తె డేవిడ్, షేక్ రహీం, రైతులు పాల్గొన్నారు.

శ్రీ హరి హర క్షేత్రంలో హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- చీమకుర్తి : హనుమద్ జయంతి సందర్భంగా శ్రీ హరి క్షేత్రంలో ప్రసన్నాంజనేయ స్వామి వారికి విశేష పూజ హెూమాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి సిద్ద రాఘవరావు దంపతులు, సిద్ధ పాండురంగారావు దంపతులు సిద్ధ కుటుంబ సభ్యులు మరియు ఆలయ అర్చకులు ఉభయ దాతలు భక్తులు పాల్గొని స్వామివారికి గణపతి పూజ పుణ్యాహవాచన అగ్ని ప్రతిష్ట గణపతి హోమం మన్యుసూక్తాభిషేకం తదితర పూజాక్రతువులు నిర్వహించారు. ఆర్యవైశ్య భక్తులు 108 కళాశాలలో ప్రసన్నాంజనేయ స్వామి వారికి గంగాజల పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. శిద్ధా వెంకటసుబ్బమ్మ వెంకటేశ్వర్లు ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రసన్నాంజనేయ స్వామి నగరోత్సవ నిర్వహించారు. శిద్ధా సుధాకర్ దంపతులు, శిద్ధా పెద్దబాబు, శీద్ధా వెంకట ప్రసాద్,శిద్దా కాశి, శిద్ధా సాయి బాబా,ఆలయ ఇంచార్జ్ ఎన్. వెంకటేశ్వర్లు ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ హరి వెంకట కుమార్ ఆచార్యులు హరికృష్ణ శర్మ పాల్గొన్నారు.

ముగిసిన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యేలు 'ఉగ్ర' నరసింహారెడ్డి, నజీర్ అహ్మద్

విశాలాంధ్ర-పిసీపల్లి : ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం పెద్ద అలవలపాడు పంచాయతీ పరిధిలోని పాలేటి గంగ దగ్గర 36 అడుగుల అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం నుంచి నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు గురువారంతో ముగిశాయి. మంగళవారం వ్యవసాయ విభాగ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు జరగగా బుధవారం జూనియర్స్ విభాగ ఎడ్ల ఎడ్ల పోటీలను నిర్వహించారు చివరి రోజు అయిన గురువారం సీనియర్స్ విభాగం ఎడ్ల బల ప్రదర్శన పోటీలకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో పాటు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ శాప్ చైర్మన్ రవి నాయుడులు ముఖ్య అతిథులుగా పాల్గొని సీనియర్స్ విభాగ ప్రదర్శన పోటీలను తిలకించారు ఈ సందర్భంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ వ్యాపార పరంగా తాను గుంటూరులో స్థిరపడ్డానని సొంత గడ్డపై మమకారం మరువలేనిదని ఎడ్ల బల ప్రదర్శన పోటీలు అంతరించిపోతున్న నేటి కాలంలో ఈ పోటీలను నిర్వహించటం ఆనందనీయమని అన్నారు. యాంత్రికరణ లేని రోజులలో వ్యవసాయానికి అండగా నిలిచిన ఎడ్లను ప్రోత్సహిస్తూ ఈ ప్రాంత సంస్కృతిని ముందుకు తీసుకెళుతున్న 36 అడుగుల అభయాంజనేయ స్వామి చైర్మన్ కొంపల్లి మాల కొండయ్య ను శాసనసభ్యులు అభినందించారు. గురువారం నిర్వహించిన సీనియర్ విభాగం ఎడ్ల బల ప్రదర్శన పోటీలలో నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన ఎం రామసుబ్బారెడ్డి 3103.2 మీటర్లు లాగి మొదటి బహుమతి రూ 80116 సాధించగా నంద్యాల జిల్లా గొర్సపాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన గొట్టికె దినేష్ రెడ్డి హేల్విక రెడ్డి ఎడ్లు 3017.3 మీటర్లు లాగి రెండవ బహుమతి రూ 60116 సాధించగా బాపట్ల జిల్లా కి చెందిన అత్తోటి శిరీష సోదరి శివకృష్ణ ఎడ్లు 3000 మీటర్లు లాగి మూడవ బహుమతి రూ 50116 సాధించగా ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం బోడిచర్ల గ్రామానికి చెందిన తిండి నక్షత్ర రెడ్డి ఎడ్లు 2927.1 మీటర్లు రాగి నాలుగో బహుమతి 40116 బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి వీరస్వామి ఎడ్లు 2833.3 మీటర్లు లాగి ఐదవ బహుమతి రూ 30116 సాధించగా గుంటూరు జిల్లా కాకమాను మండలం కొండ బాల వారి పాలెం గ్రామానికి చెందిన గూడవల్లి లక్ష్మీ దీక్షిత జిపి చౌదరి బుల్స్ ఎడ్లు 2766.7 మీటర్లు లాగి ఆరవ బహుమతి రూ 20116 సాధించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఎడ్ల బల ప్రదర్శ చైర్మన్ కొంపల్లి మాలకొండయ్య ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

షర్మిల అరెస్టు సిగ్గుచేటు

కాంగ్రెస్ ఒంగోలు నగర అధ్యక్షురాలు నాగలక్ష్మీ

విశాలాంధ్ర-ఒంగోలు : విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా కొనసాగుతున్న పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ రెడ్డి అమరణ దీక్షని కూటమి ప్రభుత్వం అడ్డుకొని అరెస్ట్ చేయించటం ప్రజాస్వామ్యం తలదించుకునేలా ఉందని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పక్షాన పోరాడుతూ, స్టీల్ ప్లాంట్ నుండి తీసివేయబడ్డ వేల మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని స్టీల్ ప్లాంట్ కార్మికుల పక్షాన వారికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుక షర్మిలమ్మ ఉండటం నేటి కూటమి ప్రభుత్వానికి మింగుడు పడని విధంగా ఉందన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి నిరాహార దీక్షను భగ్నం చేసి కూటమి ప్రభుత్వం తమ చేత కానీ వైఖరికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హయంలో స్థాపించబడి, కోట్ల రూపాయల లాభాలతో నడపబడి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వం ఒకపక్క అమ్మి వేస్తూ,మరోపక్క ప్లాంట్ లో పని చేసినటువంటి వేల మంది నిరుద్యోగులను అన్యాయంగా తొలగిస్తుంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకోలేక ప్రధానమంత్రి మోడీ చేతిలో కీలుబొమ్మగా మారి నరేంద్ర మోడీ దగ్గర తల ఊపుతూ రాష్ట్ర ప్రయోజనాలు సాధించుకోలేక, ఆంధ్రుల హక్కు అయినటువంటి విశాఖ ఉక్కును కాపాడుకోవడంలో తీవ్రంగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్ర ప్రజల పక్షాన, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పక్షాన పోరాడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దీక్షను భగ్నం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఏం సాధిస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేడు పరిపాలిస్తున్నటువంటి కూటమి ప్రభుత్వ యొక్క విధానాలను ప్రశ్నిస్తే ప్రశ్నించే గొంతులను అణగదొక్కి అరెస్టులు చేయటమే కూటమి ప్రభుత్వం నేర్చుకున్నట్లుందని విమర్శించారు. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి మీద దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు,పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని కట్టడాల మీద శ్రద్ధ లేదన్నారు.

గంజాయి, మాదకద్రవ్యాలు నిర్మూలించడమే లక్ష్యం

విశాలాంధ్ర - బాపట్ల : గంజాయి, మాదకద్రవ్యాలను సంపూర్ణంగా నిర్మూలించడమే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. నషా ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన మాదక ద్రవ్యాల నిర్మూలన-మత్తు రహిత సమాజం మన లక్ష్యం గోడపత్రాలు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. మత్తు రహిత జిల్లాగా బాపట్లను చేయడానికి అధికారులు కంకణ బద్దులు కావాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నార్కోడిక్ టీంలు, ఈగల్ టీంలు సమర్ధంగా పనిచేయాలన్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ టీం లు విస్తృతంగా దాడులు జరపాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల ఉత్పత్తి చేయడం, రవాణా, నిల్వ చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా విక్రయాలకు పాల్పడితే ఎన్ డి పి ఎస్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని చాక్లెట్లు, టాబ్లెట్స్, ద్రవ రూపంలో గంజాయి, మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. వాటిపై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. నిషేధించిన ఉత్పత్తులపై ఎవరికైనా ఏదైనా సమాచారం అందితే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలన్నారు.

పీడీఎస్ సరుకుల పంపిణీలో అవకతవకలు సహించం

విశాలాంధ్ర - బాపట్ల : ఎఫ్.పి షాపుల ద్వారా పిడిఎస్ సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రేషన్ డీలర్ల కు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో రేషన్ డీలర్ల ప్రెసిడెంట్లు సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. పిడిఎస్ సరుకుల పంపిణీని మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ల (ఎం.డి.యు) నుండి తొలగించి ఎఫ్‌పి షాపుల ద్వారా పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. 2022 లో ఎండియులను ప్రభుత్వం ఏర్పాటు చేయడమైనదన్నారు. ఎండియు పద్ధతిలో సరుకుల పంపిణీలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమించుటకు ప్రభుత్వం కొత్త పద్ధతిని తీసుకువచ్చిందని తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి కొత్త పద్ధతి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఒకటో తేదీన షాపులను ప్రజాప్రతినిధుల తో ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. షాపుని, షాపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన రేషన్ మన షాపు అనే నినాదంతో ప్రతికూడలిలో పెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఎఫ్‌పి షాపులు తెరచి ఉంచాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరల సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు సరుకులను పంపిణీ చేయాలన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఇన్చార్జి లవన్న పాల్గొన్నారు.

రైతన్నకు అండగా జగనన్న

- 28న పొదిలి పొగాకు వేలం కేంద్రం వద్ద పొగాకు రైతులతో జగనన్న ముఖాముఖి
- పొగాకుకు గిట్టుబాటు ధర ఇప్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- బ్యార్నికి రూ.4 లక్షల మేర నష్టం
- గిట్టుబాటు ధర ప్రభుత్వ పనికాదని మంత్రి చెప్పటం హేయం
- దళారులకే అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం
- మీడియా సమావేశంలో వైసీపీ నేతల ధ్వజం

విశాలాంధ్ర -ఒంగోలు : రైతన్నలకు అండగా జగనన్న పొగాకు రైతులతో మాట్లాడేందుకు ఈనెల 28వ తేదీన జిల్లాలోని పొదిలి పొగాకు వేలం కేంద్రం వద్దకు వస్తున్నట్లు వైసిపి ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు జగన్ హై గ్రేడ్ పొగాకు క్వింటాకు రూ. 36 వేలు, లో గ్రేట్ పొగాకు కు రూ. 33 వేలు ఇప్పించారన్నారు. గిట్టుబాటు ధరలు దక్కని సమయంలో ప్రభుత్వ రంగ సంస్థలైన మార్క్ ఫెడ్ ను రంగంలోకి దించి, దానికి నిధులు కేటాయించి గిట్టుబాటు ధరలు కు కొనుగోలు చేయించారన్నారు. వైయస్సార్, జగన్ ల పరిపాలనలో వ్యవసాయం పండుగలా సాగితే, చంద్రబాబు హయాంలో మాత్రం దండగలా సాగుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలు ఆహారం తీసుకోకుండా ఆకలి రాకుండా చంద్రబాబు నాయుడు టాబ్లెట్లను తయారు చేయాలని సూచించారు.చంద్రబాబుది దివాలా కోరు ప్రభుత్వమన్నారు. కందులు, మినుము, పెసలు, మిర్చి మార్కెట్లో అత్యధిక ధరలు పలుకుతుంటే , రైతుల వద్ద మాత్రం అత్యంత ధరకు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారీలు మధ్యలో దోచుకుంటున్నారని విమర్శించారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలలో వేస్తామని ప్రగల్బాలు పలికిన రాష్ట్ర మంత్రి మనోహర్ నాయుడు హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇంటింటికి రేషన్ పథకాన్ని చంద్రబాబు నాయుడు తూట్లు పొడిచారన్నారు. వాహనాలు నిలిపివేయటం, ఎండీలను తొలగించటం దుర్మార్గమన్నారు. ఎండి లకు వైసీపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28న పొదిలిలో జగన్ పర్యటనలో రైతులు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,మాజీ రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు నియోజక వర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుంపా రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

విశాలాంధ్ర - కనిగిరి : డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి సబ్ డివిజన్లో ట్రాఫిక్ వయోలేషన్స్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా హెల్మెట్, లైసెన్స్, ఆర్ సి బుక్ లేని వాహనాలను ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తున్నటువంటి 200 బైక్‌లు, 10 ఆటోలు, 2 కార్లను సీజ్ చేసామని ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. ప్రజలు విధిగా హెల్మెట్ ధరించాలని యువత ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని అలాగే తల్లి తండ్రులు పిల్లలకి వాహనాలు ఇవ్వవద్దని కార్లు ఉన్నవాళ్లు పరిమిత వేగంలో మాత్రమే ప్రయాణం చేయాలన్నారు. ఆటోలో ఓవర్ లోడింగ్ చేసి ప్రయాణం చేయవద్దని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిఐల తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్టు ఎస్సై టి శ్రీరామ్ తెలియజేశారు.

భూసార పరీక్షలతో రైతులకు అధిక దిగుబడి

విశాలాంధ్ర- వెలిగండ్ల : రైతులు తమ పండిస్తున్న భూములలో ఎటువంటి పంట వేసుకోవచ్చు ఏ పంటకు ఏ నెల అనుకూలము అనే విషయాలను భూసార పరీక్షల ద్వారా నిర్ధారించుకొని అధిక దిగుబడిని పొందవచ్చని వ్యవసాయ అధికారి రంగాకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో భూసార పరీక్షల కొరకు మట్టిని పొలాలలో సేకరించారు ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులు పండిస్తున్న పంట పొలాలలో ఎటువంటి పంట వేసుకుంటే అధిక దిగుబడి పొందవచ్చని అంతేకాక అధిక మొత్తంలో ఎరువులు వాడటంతో భూమి గుల్లబారుతుందని తద్వారా దిగుబడి తగ్గుతుందని పశువుల ఎరువు ఎకరానికి రెండు నుండి మూడు టన్నులు పాడవచ్చని ఇది ప్రతి సంవత్సరం లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి వినియోగించుకోవాలని లేనిచో వానపాముల ఎరువు మరియు పచ్చి రొట్ట పైరుల ద్వారా భూమిని సారవంతం చేసుకోవచ్చని నేలలో సూక్ష్మజీవుల వృద్ధి కొరకు మరియు కార్బన్ శాతాన్ని పెంచుకోవచ్చని తెలిపారు భూసార పరీక్షల అనంతరం మాత్రమే రసాయనిక ఎరువులను తగిన మోతాదులో ఉపయోగించాలని సూచించారు 2025- 26 సంవత్సరానికి 668 నమూనాలు సేకరణకు అవకాశం ఉందని పంచాయతీలోని ఆర్ ఎస్ కె ల ద్వారా నమూనాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు.

షర్మిల అక్రమ అరెస్టు అప్రజాస్వామ్యం

కాంగ్రెస్ నేత బీఆర్ గౌస్

విశాలాంధ్ర-ఒంగోలు : విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పక్షాన పోరాడుతూ, స్టీల్ ప్లాంట్ నుండి తీసివేయబడ్డ వేల మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ వారి పక్షాన ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నటువంటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి నిరాహార దీక్షను భగ్నం చేసి కూటమి ప్రభుత్వం తమ చేతకానితనాన్ని నిరూపించుకుందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయంలో స్థాపించబడి, కోట్ల రూపాయల లాభాలతో నడపబడి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం ఒకపక్క అమ్మి వేస్తూ, అదే సమయంలో ప్లాంట్ లో పని చేసినటువంటి వేల మంది నిరుద్యోగులను అన్యాయంగా తొలగిస్తుంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకోలేక ప్రధానమంత్రి మోడీ చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు.

ప్రతి ఇంటికి నంబర్లు వేయిస్తాం

- డీఆర్ఓ చిన్న ఓబులేసు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతి ఇంటికి డోర్ నంబర్లు వేయించి దొంగ ఓట్లు అరికడతామని డిఆర్ఓ ఓబులేసు పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్ నందు గల వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నందు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నెల వారి పొలిటికల్ పార్టీతో జరిగే మీటింగ్ డిఆర్ఓ చిన్న ఓబులేసు గారి ఆధ్వర్యంలో జరిగింది. డిఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మీటింగ్ జరుగుతుందని తెలిపారు, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని, అనుసంధానం చేసుకోనివారు ఓటును కోల్పోతారని కనుక ఆధార్ అనుసంధానం చేసుకోవాలని కోరారు, జిల్లా లోని పోలింగ్ స్టేషన్లు సరిగ్గా ఉన్నది లేనిది గుర్తించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా అధికారులు వచ్చారు. ఆర్టీఓ కనిగిరి ఎం కేశవర్ధనరెడ్డి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు పాల్గొన్నారు.

దివ్యాంగ చిన్నారుల గృహాలను సందర్శించిన అధికారులు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర సమగ్ర శిక్ష పదక్ సంచాలకులు సూచనలు ప్రాకారం 1-18 సంవత్సరాలు లోపు పాఠశాల వయస్సు ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలు(దివ్యాంగ) సర్వే కార్యక్రమంలో భగంగా గురువారం ఒంగోలు మండలం ఒంగోలు పట్టణంలో ఎన్యూమరేటర్ మాలిక్ మొహియుద్దీన్ ద్వార జరుగుతున్న సర్వే డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష ప్రకాశం జిల్లా సమగ్ర విద్య సమన్వయకర్త పి.నాగేంద్ర నాయక్, మిస్ సమన్వయకర్త ఎం.జల రత్నం సందర్శించారు. మొదటిగా సత్య నారాయణపురంలో అభిరామ్ డౌన్ సింద్రోమ్, జయప్రకాష్ కాలనీలోని సుకుమారి సెరిబ్రల్ పాల్సీ, మరియు చైతన్య కాలనీలో మైధిలి శారీరక వైకల్యం కలిగి ఉన్న పిల్లల గృహాలను సందర్శించారు. సమగ్ర శిక్ష ద్వార దివ్యాంగ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమలు చేస్తున్నారు. ఇటీవలే ప్రకాశం జిల్లాకు ఏడు ఆటిజం కేంద్రాలు మున్సిపాలిటీ స్థాయిలో మంజూరయ్యాయని తెలిపారు.

ఆంజనేయస్వామికి పూజలు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని తూర్పు కట్టకింద పల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తులు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు భక్తులకు అన్నదానం ఏర్పాటు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర టిడిపి

నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ అడుసుమల్లి ప్రభాకర్ రావు, క్లస్టర్ ఇంచార్జి గుంటుపల్లి శ్రీను, తెలుగుదేశం నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, మోపాడు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, ఉప్పలపాటి హరిబాబు, తుమ్మ కొండారెడ్డి, మెంట నరసింహరావు, పాయల తిరపతయ్య,మాజీ యమ్.పి.టి.సి పాలపర్తి రమాదేవి, రావి గుంటపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు కంచర్ల శ్రీను, తడికమల్ల సుబ్బారావు, మద్దిసెట్టి రమాదేవి, గ్రామ టిడిపి అధ్యక్షుడు పెద్దిశెట్టి శ్రీనివాసులు,పాలపర్తి రమణయ్య, జనసేన నాయకులు టి బాబూరావు,ఓరుగంటి సుబ్బమ్మ, యస్.కె నూర్జహాన్, స్థానిక టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ముండ్లమూరు : చెత్త సంపద కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో పి.సునీత అన్నారు. మండలంలోని ఉమా మహేశ్వ రపురం, పూరిమెట్ల, ఈదర సచివాలయాలను ఆమె సందర్శించారు. ముందుగా ఆయా గ్రామ సచివాలయ రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈదర గ్రామంలో గల ఎస్ డబ్ల్యూ పిసి చెత్త సంపద కేంద్రంను గురువారం ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ తడి పొడి చెత్త ఏ విధంగా సేకరిస్తున్నారని, దానిని సంపద కేంద్రంలో రీసైక్లింగ్‌తో పాటు వర్మి కంపోస్టు తయారీ అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ఆనంద ఆశ్రమంలో హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమ అర్చకులు మణిబాబు శర్మ ఉదయం నుండి గణపతి పూజ, పుణ్యాహ వాచనం, అభయాంజనేయస్వామికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి, సహస్ర నామ, ఆకు పూజలు నిర్వహించి వడ పప్పు, పానకం నైవేద్యంగా సమర్పించారు. బ్రహ్మరావుపేటలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుండి పెద్దలు, యువకులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా కదిలి జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆశ్రమానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి వడ పప్పు, పానకం తీర్థ ప్రసాదంగా అందజేశారు.

సంతనూతలపాడు : మండలంలోని అన్ని గ్రామాలలో హనుమ జయంతి వేడుకలు అత్యంత వైభోవంగా జరిగాయి. మండలంలోని పి.గుడిపాడు తక్కెళ్ళపాడు సంతనూతలపాడు గ్రామాలలో వేడుకలు జరిగాయి అలాగే గుమ్మళంపాడు గ్రామ సమీపంలోని నిధి వద్ద గల తిరునాళ్లు నిర్వహించే ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో గురువారం ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అన్నావరుల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. మొదట విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావాచనం, అనంతరం స్వామి వారికి మన్యుసూక్త, పంచామృత అభిషేకములు లక్ష తమలపాకులతో నాగవల్లి దళార్చన, మన్యుసూక్త హోమములు సుందరకాండ పారాయణం వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, దాతలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మహానాడుకు తరలిన టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలు సమీపంలోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ నందు గురువారం జరిగిన మినీ మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ కేంద్రమైన సంతనూతలపాడు నుండి శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ నాయకత్వంలో మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు టిడిపి నాయకులు షేక్ నాయబ్ పర్యవేక్షణలో ఆరు వాహనాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆర్ అంకారావు టిడిపి నేత ఎస్ కే నాయబ్ లు జెండా ఊపి వాహనాలను తరలించారు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి టి నరసింహారావు టిడిపి మహిళా నేతలు ఎన్ ఝాన్సీ కే.పద్మ కే శ్రీలత టిడిపి నాయకులు ఎస్.కె.కాలేషా మనుబోతు బ్రహ్మయ్య వి అంకం శెట్టి, అంబేద్కర్ నగర్ క్రిస్టియన్ పాలెం నేతలు మహిళలు పాల్గొన్నారు.

గంగమ్మకు యారవ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు బంగ్లా వెలిసిఉన్న గంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా గురువారం భక్తులు పాల పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో కనిగిరి ఏఎంసి ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పాల్గొని గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పడమర కట్టకిందపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గట్లా కొండారెడ్డి, కావేరి రసూల్, ప్రధాన కార్యదర్శి కొండయ్య, మోపాడు బంగ్లా టీడీపీ నాయకులు మల్లే రాహుల్, యరసింగు రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ప్లాస్టిక్‌ను నివారించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజలు ప్లాస్టిక్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా అన్నారు. గురువారం మండలంలోని మరపగుంట్ల గ్రామ పంచాయితీ పరిధిలో ప్రపంచ పర్యవరణ దినోత్సవ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకంపై షాపు యాజమానులకు, గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వాడకం ద్వారా కలుగు అనర్థాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన ప్రచారం నిర్వహించడం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి కనిగిరి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, సర్పంచి వై.రాజేశ్వరి సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య

విశాలాంధ్ర-కొనకనమిట్ల : సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం నాయకులు, సభ్యులపైన ఎంతైనా ఉందని మార్కాపురం నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య అన్నారు. గురువారం స్థానిక గుజ్జుల యలమందారెడ్డి స్మారకభవనంలో సీపీఐ నాయకులు శిగినం వెంకటేశ్వర్లు ధ్వజతన జరిగిన సీపీఐ మండల 5వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయిలో శాఖ సభ్యులు పటిష్టంగా పార్టీ కోసం పనిచేయాలని, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఉద్యమించేది సీపీఐ అని గుర్తు చేశారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందే తప్ప రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందన్నారు. జూన్ 21,22,23 తేదీలలో దర్శి పట్టణంలో జిల్లా మహాసభలు జరుగుతాయని, అధిక సంఖ్యలో సభ్యులు, ప్రతినిధులు తరలివెళ్లాలని కోరారు. మార్కాపురం పట్టణ సీపీఐ కార్యదర్శి ఎస్‌కె కాశిం మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించాలని కోరారు. మండల కార్యదర్శి కె కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పీవీ కొండయ్య, నాయకులు శిగినం వెంకటేశ్వర్లు మాట్లాడారు. తొలుత పార్టీ జెండాను మంగాపురం శాఖ సహాయ కార్యదర్శి కోటిరెడ్డి ఎగురవేశారు. సభలో ఇటీవల మృతి చెందిన సీపీఐ నాయకులు మాజీ ఎంపీటీసీ పి లక్ష్మీనరసయ్య, నాయకులు జి వెంకటరెడ్డి, వసంతపురం వెంకటేశ్వర్లులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కొనకనమిట్ల, మంగాపురం పేరారెడ్డిపల్లె శాఖా సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఏర్పాటైంది.

ఎమ్మెల్యేలకు సత్కారం

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం పెదఅలవలపాడు పంచాయితీ పరిధిలోని పాలేటి గంగ దగ్గర 36 అడుగుల అభయాంజనేయ స్వామి జయంతి సందర్భంగా మంగళవారం నుంచి నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను తిలకించేందుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమద్ నజీర్ అహ్మద్ సాప్ చైర్మన్ రవి నాయుడులను కార్యనిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి రావాలని ఆహ్వానించిన వెంటనే మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేలను సత్కరించిన వారిలో మురుగమ్మి ఎంపీటీసీ చెరుకూరి సతీష్ కుమార్ పోతవరం సర్పంచ్ రావి రాజా అలవలపాడు మాజీ సర్పంచ్ వడ్డెంపూడి శ్రీను శ్రీ అభయాంజనేయ దేవాలయ చైర్మన్ కొంపల్లి మాలకొండయ్య కొంపల్లి అర్జున్ కొంపల్లి మధు కాటన్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలిది మాలకొండయ్య ఏనుగంటి సోమయ్య గుదె నాగేశ్వరరావు వేమూరి సుబ్బారావు రావి నాగేశ్వరరావు రావి రవి తదితరులు ఉన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని వగ్గంపల్లి పంచాయితీ భూమిరెడ్డిపల్లి గ్రామంలో వెంచేసియున్న ఆంజనేయ స్వామి గుడిలో హనుమాన్ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బారా షరీఫ్, ఎలికా అచ్చయ్య, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం, పుట్లూరి రవీంద్రారెడ్డి, పుట్లూరి విష్ణు,శ్రీరామ శ్రీనివాసులు, మితికాల బాలకృష్ణ, అంబటి నాగిరెడ్డి, కొమ్మిత రమణారెడ్డి, పుట్లూరి మాల కొండయ్య, అంబటి పెద్ద తిరుపాలు, షేక్ నాయబ్ రసూల్, షేక్ షరీఫ్, రాగి పిండి తిరుపతయ్య , పుట్లూరి రాజశేఖర్, గంగిరెడ్డి వెంకటరెడ్డి గంధం ఎలియోజర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : హనుమజ్జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెద్ద రావిపాడు, వేంపాడు, ఉల్లగల్లు, పసుపుగల్లు, పులిపాడు, బొప్పూడివారి పాలెం, మారెళ్ళ, నాయుడుపాలెం గ్రామాల్లో గురువారం భక్తిశ్రద్ధలతో

భక్తులు ఆలయాల వద్ద పొంగళ్ళుపొంగించి, టెంకాయలు కొట్టి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. పెద్దరావిపాడు గ్రామంలో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పుష్పగిరి వెంకట రామాంజనేయులు, మీనాక్షి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో భక్తులు ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు దుర్భా కుల నగేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ఆకు పూజ, శాంతి కళ్యాణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఆలయాల వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయాల వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

సీపీఐ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం సీపీఐ మండల మహా సభలలో నూతన కార్యవర్గం, నూతన కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యవర్గంలో కార్యదర్శిగా దాసరి మల్లికార్జున, సహాయ కార్యదర్శిగా కడియం ఆదినారాయణ, యనిబేర తిరుమలయ్యను ఎన్నుకొన్నారు. కార్య వర్గ సభ్యులుగా డి.శ్రీనివాస్, బాణాల రామయ్య, డి.మల్లికార్జున, అచ్చమ్మ, ఆదినారాయణ, తిరుమలయ్య,నయీమ్ బేగ్‌ను ఎన్నుకొన్నారు. అలాగే మండల కౌన్సిల్ సభ్యులుగా డి.శ్రీనివాస్, బి.రామయ్య, డి.మల్లికార్జున, అచ్చమ్మ, నయీమ్ బేగ్, లింగేశ్వరరావు, వై.తిరుమలయ్య, టి.శ్రీను, తిరపతయ్య, చిన్న రామయ్య, షేక్ నుర్జహాన్,పి భూలక్ష్మి, షేక్ కాశీం,కోటయ్య, ఏ శ్రీను, కె ఆదినారాయణ, సి పవన్ కుమార్, ఆహ్వానితునిగా దాదాను ఎన్నికోవడం జరిగింది. ఈ కమిటీ ఎన్నిక అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో త్రిపురాంతకం మండల పరిధిలోని నాగార్జున సాగర్ జలాలు చివరి భూముల వరకు అందించాలి. మేజర్ మైనర్ కాల్వాల మరమ్మత్తులకు నిధులు కేటాయించేలా చేయాలి.లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిద్వారా త్రిపురాంతకం చెరువుకు నీటిని నింపేలా చేయాలి. తద్వారా మిట్టపాలెం, రామసముద్రం, దువ్వలి వంటి కరువు గ్రామాలలో నీటి శాతం పెరుగుతుంది. దానిని జరిగేలా చేయాలి. త్రిపురాంతకంలో డిగ్రీ, మోడల్ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేయాలి.త్రిపురాంతకం వైపాలెం రోడ్డులో వున్నా నాగార్జున సాగర్ కాల్వపై వున్న బ్రిడ్జిని వెడల్పు చేసేలా కృషి చేయాలి. భవన నిర్మాణ సంఘంలో భాగమైన కార్పెంటర్, ఎలక్ట్రిషన్, బిల్డింగ్ వర్కర్స్ సంఘాలను ఏర్పాటు చేసి, వారికి సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేసి లబ్ది చేకూరేలా కృషిచేయాలి. వైపాలెం నుండి త్రిపురాంతకం వెళ్లే రహదారిని డబుల్ రోడ్ వేసేలా కృషి చేయాలని ఈ నూతన కమిటీ తీర్మానించింది. దీనికి కమిటీలో వున్నా ప్రతి ఒక్కరు సహకరిస్తామని వాగ్దానం చేయడం జరిగింది.

ముద్ర రుణాల అందజేత

విశాలాంధ్ర-చీరాల రూరల్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముద్ర లోన్ లబ్ధిదారులు 66 సభ్యులకు రూ. 96,75,000 శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. హ్యాండ్లూమ్స్ ఏడి నాగమల్లేశ్వరరావు బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, ఏపిఎం కె మధుసూదన్ రావు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్‌రావు, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

హనుమ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : శ్రీ హనుమాన్ జన్మదిన వేడుకలు చీరాలలో ఘనంగా నిర్వహించారు. చీరాల బోస్ నగర్‌లో కొలువై ఉన్న శ్రీ పోలిమేర వీరాంజనేయ స్వామి వారి ఎనిమిదవ వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. సన్నాయి, కేరళీయ డప్పు, కనక తప్పెట్ల వాయిద్యాల మధ్య దీప హారతులతో, సువాసినిల కేరింతలతో శ్రీరామ్, శ్రీ హనుమాన్ విగ్రహాలతో, జై శ్రీ రామ్ నినాదాలతో, హోరెత్తించారు. విశ్వ హిందూ పరిషత్ సభ్యులు, భక్తులు, మహిళలు, యువత, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కావించారు. హనుమాన్ జన్మదినం సందర్భంగా చీరాల మండలం ఈపురుపాలెం గ్రామం లో హనుమాన్ గుడిలో చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నసంతర్పణలో పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన వికాసాలు

విశాలాంధ్ర-సంతమాగులూరు : వేల పుస్తకాలు ఒకేచోట నిక్షిప్తమై, పిల్లలు, నిరుద్యోగులకు జ్ఞానం పెంపొందించి ఉన్నతస్థాయిలో నిలబెడుతున్న గ్రంథాలయాలు విజ్ఞాన వికాసాలుగా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 21వ రోజు 16మంది బాలబాలికలు హాజరయ్యారు. లైబ్రేరియన్ పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు పద్యాలపై అవగాహన కల్పించారు.

రాతి ముఖ మండపం దాతలకు సత్కారం

విశాలాంధ్ర-అద్దంకి : సింగర కొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండప నిర్మాణానికి అధిక మొత్తంలో విరాళాలు అందజేసిన దాతలు నల్లమలపు విజయభాస్కర రెడ్డి ధర్మపత్ని శ్రీదేవి, కాట్రగడ్డ అనిల్ కుమార్ ధర్మపత్ని శ్రీవిద్య దంపతులను గురువారం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ తిమ్మ నాయుడు ఘనంగా సత్కరించారు. స్వామివారి చిత్రపటాలు అందజేసి శాలు వాతో సత్కరించారు. ఆలయ వేద పండితులు పూజారులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం తొలగింపులో

లభించిన రాగి నాణెములు, యంత్రం

విశాలాంధ్ర-పిట్లవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థాన ఆవరణలో కల శిథిలమైన స్వామివారి కళ్యాణ మండప స్థానంలో నూతన కళ్యాణ మండపం నిర్మించుటలో భాగంగా పాత కళ్యాణ మండపం పై భాగంలో గల శిఖరంకు పూజా కార్యక్రమంలో జరిపి తొలగించుటలో భాగంగా శిఖరం క్రింద మూడు అంగుళముల రాగి యంత్రం, 1918 సంవత్సరం నాటి రాగి నాణెములు 8 లభించాయి. వీటిని నూతన కళ్యాణ మండపం నిర్మాణం జరిగిన తర్వాత విమాన గోపుర శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో పాతయంత్రం, నాణెములు నిక్షిప్తం చేయడం జరుగుతుందని ఆలయ వంశపారంపర్య అర్చక స్వామి దండిభోట్ల శ్రీనివాస శాస్త్రి తెలియపరిచారని వీటిని అర్చక స్వామికి భద్రపరచమని అప్పజెప్పడం జరిగిందని, ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిఈ సిహెచ్ శ్రీనివాసులు, ఏఈ ఏ.మధు, కాంట్రాక్టర్ ఘంటా సాంబశివరావు, విష్ణు మొలకల నాంచారయ్య, దొంతిరెడ్డి శివ నాగేందర్‌రెడ్డి, అక్కల బ్రహ్మానంద రెడ్డి, ద్వారపు వెంకటేశ్వరరెడ్డి, కుంచెలశివారెడ్డి గూడవల్లి అంజిబాబు పగ్గెరాలు పాల్గొన్నారని ఆలయ కార్య నిర్వాహణ అధికారి జి.నరసింహామూర్తి తెలిపారు.

నల్లబర్లీ పొగాకు పండించిన రైతుల వివరాలు సేకరణ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని నూజెండ్లపల్లి చిన్న మల్లవరం గ్రామాలలో నల్లబర్లి పండించిన రైతులను గుర్తించి రైతు వారి నమోదు కార్యక్ర మాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 2024-25 రబీ కాలంలో నల్ల బర్లి పొగాకు పంట సాగు చేసి ఇంకా పంటను విక్రయించని రైతుల వివరాలను రైతు సేవా కేంద్ర అధికారులు యాప్‌లో పంటసాగు వివరాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. నల్లబర్లి పంట సాగుచేసి ఇంకా అమ్మని రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఆధార్ కార్డు, పేరు, ఫోన్ నెంబరు, ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది. ఎంత నిలవ ఉన్నది. వివరాలు నమోదు చేయించుకుని పొగాకు మండేలు దగ్గర యాప్‌లో తీయించవల సిందిగా వ్యవసాయ అధికారి సూచించారు. రెండురోజుల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి నియోజకవర్గంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించే చిరు వ్యాపారులకు సింథైట్ స్వచ్ఛంద సంస్థ మరియు గ్రీన్ కో సంస్థ ఆర్థిక సహకారంతో సమకూర్చిన తోపుడుబండ్లను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం అద్దంకిలో జరిగిన టిడిపి మినీ మహానాడు సందర్భంగా పంపిణీ చేశారు. 150 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలి

విశాలాంధ్ర-కొండపి : ప్రతి ఒక్కరూ తన దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలని కొండపి మండల అభివృద్ధి అధికారి బి రామాంజనేయులు తెలిపారు. ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా కొండపిలో గురువారం ఎంపీడీవో బి రామాంజనేయులు కార్యదర్శి ఉన్నాం రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వేర్ అర్ యులో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడు కానీ ఆపివేయాలన్నారు. అదేవిధంగా వివిధ కిరాణా షాపుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ ను వాడుద్దని ప్రజలకు ప్లాస్టిక్ అందించవద్దని పర్యావరణాన్ని రక్షించాలని సూచించారు. గ్రామస్తులు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు. కొండపిలో ప్లాస్టిక్‌వాడకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో తెలిపారు.

పాఠశాలలకు క్రీడాస్థలం తప్పనిసరి

విశాలాంధ్ర-కొండపి : ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు తప్పనిసరిగా క్రీడా స్థలం ఉండాలని ఒంగోలు డిప్యూటీ డిఈఓ ఏ చంద్రమౌళీశ్వర్ తెలి పారు. స్థానిక కొండపి లోని టంగుటూరు రోడ్‌లో ఉన్న సాయిబాబా విద్యాలయాన్ని డిప్యూటీ డిఈఓ చంద్రమౌళీశ్వర్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాల రెన్యువల్‌కు సంబం ధించి సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. పాఠశాల నిర్వాహకురాలు రమాదేవితో కలిసి పాఠశాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర రిపోర్టర్‌తో మాట్లాడారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఉండాలన్నారు. ప్రధా నంగా ప్రతి పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన క్రీడా స్థలాలు తప్పని సరిగా ఉండాలన్నారు. పసులూర్లోని భోగనంపాడు లో ఉన్న విద్యానికేతన్ స్కూల్ రెన్యువల్. దస్త్రాలను సైతం పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారులు కే సురేఖ పి రామారావు పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు నిల్వల వివరాల సేకరణలో రంగయ్య చౌదరి

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదే శాల మేరకు మండలంలోని పొగాకు రైతుల వద్ద నుంచి నల్లబర్లి పొగాకు వివ రాలను టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు నల్లపని రంగయ్య చౌదరి సేకరిస్తు న్నారు. నల్లబార్లీ పొగాకు రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అను నిత్యం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన దంతో కొనుగోలుకు ప్రభుత్వాన్ని సిద్ధం చేస్తున్న తరుణంలో ఆయన ఆదేశాల మేరకు రైతుల వద్ద బుధ వారం నాటికి ఉన్న పొగాకు ఖచ్చిత మైన నిల్వల వివరా లను సేకరించా లని తెలపడంతో గ్రామాల్లో పర్యటిస్తు న్నారు. ఈనెల 24వ తేదీన ఈ ప్రాంతానికి వస్తున్న,క్రొత్తగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులకు డేటాను అందజే సేందుకుగాను మండలంలోని ఎక్కు వగా పొగాకు నిల్వలు ఉన్న గ్రామా లలో వ్యవసాయ అధికారు లతో, రైతులతో కలిసి తిరుగుతూ రైతుల మండే లను పరిశీలించి వారి వద్ద ఉన్న పొగాకు నిల్వలను సేకరించి డేటా తయారు చేస్తున్నారు. యద్దనపూడి, పోలూరు, తణుబుద్ది వారి పాలెం, గన్నవరం, పూనూరు, పెద్దివారిపాలెం, అనంత వరం ఇంకా మండలంలోని పొగాకు ఉన్న గ్రామాలను సందర్శించి రైతుల వద్ద ఉన్న పొగాకు నిల్వలను తయారు చేస్తున్నారు. రైతులు స్వచ్ఛందంగా తమ వద్ద ఉన్న పొగాకు నిల్వలని నిక్కచ్చిగా ప్రభుత్వ వ్యవసాయ అధికారులకు అందజేయాలని అందుకు రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నందున రైతుల అప్రమత్తం కావాలని కోరారు. రైతులు చెరుకూరు సుబ్బారావు, కొల్ల వినోద్ బాబు, వ్యవసాయ అధికారులు ఏసుబాబు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకం తప్పనిసరి

విశాలాంధ్ర-ముండ్లమూరు : హెల్మెట్ దరిద్దాం,ప్రాణాలు కాపాడుకుందాం అని ఎస్ ఐ కే కమలాకర్ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరు లోని స్థానిక బస్టాండ్ సెంటర్లో గురువారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. వాహనదారులు ప్రయాణ సమయాలలో వ్యక్తిగత లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన పత్రాలు బండి వెంట ఉండాలన్నారు. చిన్నారులకు వాహనాలు ఇస్తే ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే అందుకు పూర్తి బాధ్యత వాహన యజమానులదేనన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్ ప్లస్ టీచర్ల వివరాలు వెల్లడించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సర్ ప్లస్ టీచర్ల వివరాలు అధికారికంగా వెల్లడించ కుండా బదిలీ దరఖాస్తు చేసుకోవడం కష్టసాధ్యమని, వెంటనే అధికారులు సర్ ప్లస్ టీచర్ల వివరాలు అధికారికంగా వెల్లడించాలని ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఏ ఏ పోస్టులు రేషనలైజేషన్ అయ్యాయో అధికారులు తెలియ చేసి, గందర గోళ పరిస్థితులు చక్క దిద్దాలని వారు కోరారు.

వైభవంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మండల కేంద్రమైన సిఎస్పురం లోని పామూరు రోడ్ లోని ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమ జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని పి గుడిపాడు తక్కెళ్ళపాడు సంతనూతలపాడు గ్రామాలలో వేడుకలు జరి గాయి. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు జరిగాయి. మొదట విఘ్నే శ్వర పూజ, పుణ్యాహవాచనం, అనంతరం స్వామి వారికి పంచామృత అభిషేకములు లక్ష తమలపాకులతో నాగవల్లి దళార్చన, మన్యుసూక్త హోమములు సుందరకాండ పారాయణం వైభవంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహాన్ని పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శించుకొని పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సిఎస్పురం గ్రామ ప్రజల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకున్న వారిలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య స్థానిక సర్పంచి శ్రీరామ్ పద్మావతి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి టిడిపి నాయకులు నాగిశెట్టి మాల కొండయ్య, మన్నెపల్లి శ్రీనివాసులు, సిఎస్పురం ఉప సర్పంచ్ పాముల పాటి నరసయ్య, టిడిపి మహిళా నాయకురాలు జె లక్ష్మీదేవి, తోట వెంకటేశ్వర్లు, దాన్ శ్రీనివాసులు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర

విశాలాంధ్ర-పామూరు : హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రమైన పామూరు పట్టణంలో శోభాయాత్ర వైభవంగా సాగింది. శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానము నుండి వందలాదిమంది భక్తులతో మొదలైన హనుమాన్ శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన వీధులలో సాగింది. మహిళల కోలాటం ఆకర్షణీయంగా నిలిచింది. కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, చౌదరి, పందిటి హరీష్, మెంట నరసింహారావు, అంచూరి వెంకట రెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, కుడిశెట్టి వెంకట రమణయ్య, జమకాలు నరేష్, పిడుగు శ్రీను, మద్ద మల్లికార్జున, వరద ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు తనయుడికి మాస్టర్ డిగ్రీ ప్రదానం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుమారుడు భువనేష్ యునైటెడ్ స్టేట్స్‌లోని న్యూజెర్సీలోని హెబోకెన్‌లో ఉన్న ఒక ప్రముఖ ప్రైవేట్ పరిశోధనా విశ్వవిద్యాలయం స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టభద్రుడయ్యాడు. ఇంజనీరింగ్ మరియు సైన్స్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందాడు. బుధవారం ఈ సంస్థ 153వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని న్యూజెర్సీలోని హోల్మ్‌డెల్‌లోని పి ఎన్ సి బ్యాంక్ ఆర్ట్స్ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ వేడుక జరిగింది. స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు డాక్టర్ నారిమన్ ఫర్వార్డిన్ ఈ డిగ్రీలను అధికారికంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకున్న తమ కుమారుడు భువనేష్‌ను అభినందించారు.

హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండలంలోని పలు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం అత్యంత వైభో వంగా ఆలయాల నిర్వహించారు. మండల కేంద్రమైన దోర్నాల్లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి హనుమజ్జయంతి వేడుకలను ఆలయ పూజారి కొండవీటి సుదర్శన చార్యులు, ప్రసన్న ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహించి, ఆకు పూజలు నిర్వహించారు. అలాగే గణపతి చెక్ పోస్ట్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామికీ ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామికికీ ఆకు పూజలు నిర్వహించి, కాయ కర్పూరం సమర్పించారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-సంతమాగులూరు : హనుమత్ జయంతి పురస్కరించుకొని ఏల్చూరు గ్రామంలో కొలువు దీరిన శ్రీ స్వయంబు బాల ప్రసన్నాం జనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వినుకొండ శరత్‌బాబు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అంజనీసు తుడికి ప్రాతకాల అర్చన, విశ్వక్సేన, పుణ్యాహ వాచనం, నవకలశ స్నపన, పంచామృతాభిషేకాలు చేశారు. ఆకుపూజ పూర్వక సహస్ర తమలార్చన పూజలు విశేషంగా జరిపించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలతో సుందరంగా అలంకరిం చారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు వండి వాయుసుతునికి నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి బాల ప్రసన్నాంజ నేయుడిని దర్శించుకున్నారు. దాతలు జూటూరి వాసు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు పానకం, వడపప్పు, పులి హోర ప్రసాద వితరణ చేశారు. మండలంలోని కుందుర్రు, మామి ళ్లపల్లి, వెల్లలచెరువు, కామేపల్లి తదితర గ్రామాల్లో హనుమత్ జయంతి వేడుకలు నిర్వహించారు.

విశాలాంధ్ర-అద్దంకి : సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం హనుమత్ జయంతి వేడు కలు వైభవంగా జరిగాయి. ఆలయ వేద పండితులు పూజా రులు ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక అలంకరణలు అభిషే కాలు పూజలు నిర్వహించారు. జిల్లా నలు మూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ తిమ్మనాయుడు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు తాగునీరు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారికి ఆలయ వేద పండితులు లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవపేతంగా జరిపించారు.

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు వై జంక్షన్ కపిస్థలి వద్ద వేంచేసి ఉన్న 95 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద హనుమాన్ జయంతి మరియు ద్వితీయ వార్షిక మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితులు 11 దంపతులచే విశేష పూజలను నిర్వహించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసా దాన్ని స్వీకరించారు. శ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో యద్దనపూడి, అనంతవరం పూనూరు గన్నవరం యనమదల సురవరపు పల్లె, ఇంజనంపాడు, పోలూరు, పూనూరు తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతవరంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో హను మత్ జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆకు పూజలు గ్రామంలోని మహిళా భక్తులు ఆల యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయ ణం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు.

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలం లోని చింతయపాలెం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి గుడి వద్ద అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ బాపట్ల నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయిబాబు, తిరుమల శెట్టి సాగర్, అంకిరెడ్డి అనూష్, సాయన రాంబాబు, దండుప్రోలు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామాలయాలలో, ఆంజనేయ స్వామి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతోటి కనుల పండుగ హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మండల కేంద్రం పంగులూరులోని మఠం వద్ద వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తిశ్రద్ధలతోటి స్వామివారి చిత్రపటం, జెండా ఊరేగింపుగా గ్రామ ఉత్సవం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి హారతులు కానుకలు ఇచ్చి వారి భక్తిని చాటుకున్నారు ఈశ్వరి మాత పీఠాధిపతి శ్రీనివాసాచారి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యనిర్వహకుడు చేబ్రోలు రవి చంద్ర ఆచారి ఆధ్వర్యంలో గ్రామ విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు పూజారి ఓంకార్ శర్మ , కోటపాటి శ్రీనివాస చారి , కోటపాటి నరేష్ కుమార్ , కందుకూరి మల్లికార్జున చారి, బాచిన శేషగిరి, గోరంట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని ఖాజీపాలెం పంచాయతీ శివారులోని కప్పలవారిపాలెం గ్రామంలో స్వయంభువుగా వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు దర్శించుకున్నారు. అభయ ఆంజనేయ స్వామి వారికి విశేష అభిషేకములు, తమాలార్చన పూజాది కార్యక్రమములు నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సంతమాగులూరులో

అద్దంకిలో

పర్చూరులో

యద్దనపూడిలో

కర్లపాలెంలో

జె.పంగులూరులో

పిట్టలవానిపాలెంలో

చిన్న రాస్తా రోడ్డుని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర -చీమకుర్తి : పాత రాస్తా రోడ్డుని డబల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ సారథ్యంలో మినీ మహానాడులో తీర్మానించడం జరిగింది. చీమకుర్తి నయగారా హోటల్ జంక్షన్ నుండి మద్దిపాడు కొష్టాలు వద్ద జాతీయ రహదారిలో కలిపే చీమకుర్తి నుండి విజయవాడ, అమరావతి మొదలైన ప్రాంతాలను త్వరగా చేరుకొనుటకు అవకాశం కలిగించే పాతరాస్తా రోడ్డుని డబల్ రోడ్డు చేయాలని చీమకుర్తి ప్రాంత ప్రజల ఎప్పటినుంచో కోరుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయినచో గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి,పొదిలి నుంచి వచ్చే వాహనాలన్నీ కూడా ఒంగోలులో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అమరావతికి, విజయవాడకి వెళ్లే సౌలభ్యం కలుగుతుందని తీర్మానం చేయడం జరిగింది. చీమకుర్తి నుండి పాత రాస్తా రోడ్డు 18 కిలోమీటర్లు నేరుగా మద్దిపాడు వరకు ఉంటుందని దీని డబల్ రోడ్డు చేసినట్లయితే పశ్చిమ ప్రాంత ప్రజలు, సంతనూతల పాడు నియోజకవర్గ మూడు మండలాల ప్రజలుకి సౌలభ్యం కలుగుతుందని, గతంలో టిడిపి గవర్నమెంట్ ఉన్నప్పుడు చీమకుర్తి బైపాస్ రోడ్డును వేయటం జరిగిందని దానివలన చీమకుర్తి పట్టణంలో ట్రాఫిక్ చాలావరకు నియంత్రించబడిందన్నారు. అలాగే ఈ పాత్ర రోడ్డుని వేసినట్లయితే చీమకుర్తి నుండి ఒంగోలు వెళ్లకుండా అమరావతికి త్వరగా చేరుకునే సౌలభ్యం కలుగుతుందని, చీమకుర్తి పట్టణ ప్రజలు మరియు టిడిపి నాయకులు కోరుతున్నారు. ఈ తీర్మానం ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ కి అందించి మహానాడులో తీర్మానం జరిగే విధంగా కృషి చేసిన వారు మన్నం ప్రసాదు,కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధర్, గొల్లపూడి సుబ్బారావు, పి.వెంకట్రావు, యడ్లపల్లి రాంబ్రహ్మం తదితరులు ఉన్నారు.

ఘనంగా 'ఉబ్బా'జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపీ ఈజేయు ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్ బాబు జన్మదిన కార్యక్రమం స్థానిక ఎంపిఎ భవన్‌లో గురువారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఈ జేయు సభ్యులు అందరూ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, కోరుకొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టీ. శైలజ, షేక్ కృషిదా, కళాంజలి సుబ్బారావు, బి ఎస్ సంజీవరావు, జి శివాజీ, ఎంపీఏ అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు,, అర్చకాల రాజశేఖర్, ప్రతాప్, ఎస్కే కాలేశావలి, గంట సుబ్బయ్య, షేక్ ఉమెన్ భాష, బొద్దు శ్రీనివాసరావు, టి. ఆనంద్, బాబి, ఉదయ్ అక్షరం శ్రీను, మంకాల రామకృష్ణ, శేషు, 4జి భాష, జనని శ్రీనివాసులు, మెట్రో భాష, దేవరపల్లి రవితేజ,రాజేష్, సతీష్, తదిరులు పాల్గొని ఉబ్బా అశోక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్

జిల్లా కార్యాలయము : డోర్ నెం: 58-9-20, కామశాస్త్రి వీధి, ఒంగోలు - 523 001

2025-27 సంవత్సరములకు సంబంధించి ప్రజా పంపిణీ పథకం క్రింద స్టేజ్-II ద్వారా ఆహార ధాన్యములు మరియు ఇతర నిత్యావసర వస్తువులు రవాణా చేయుట కొరకై

టెండరు నోటీసు

నెం .పి.డి.ఎస్ /స్టేజ్ II Tr. /3/2025 తేదీ: 22-05-2025

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఒంగోలు వారి తరపున ప్రకాశం జిల్లాలోని 10 మండల స్థాయి గోదాములు 1. చీమకుర్తి 2. కంభం 3. దొనకొండ 4. గిద్దలూరు 5. కనిగిరి 6. మార్కాపురం 7. ఒంగోలు 8. పామూరు 9. సింగరాయకొండ 10. ఎర్రగొండపాలెం నుండి సదరు స్టాక్ పాయింట్లకు అనుసంధానము చేసిన మండలములలో గల చౌకధరల దుకాణములకు, మరేదైనా నిర్ణయించబడు ప్రదేశాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు, మధ్యాహ్న భోజన పథకము బియ్యము కాలానుగుణంగా ప్రవేశపెట్టే మరే ఇతర ప్రభుత్వ పథకం కింద అయిన రెండో దశ చేయుటకు **2025- 27 సంవత్సరమునకు అనగా 31-03-2027** వరకు ఆన్‌లైన్ (https://apeprocurement.gov.in) టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సం	వివరములు	తేది	సమయము
1	ఆన్‌లైన్ నందు అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకునే తేదీ సమయము	23-05-2025	ఉదయం 11.00 గంటల నుండి
2	ఆన్‌లైన్ నందు అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకునే చివరి తేదీ సమయము	06-06-2025	మధ్యాహ్నం 3.00 గంటలకు
3	ఆన్‌లైన్ నందు అప్లికేషన్‌ని సమర్పితం చేసుకునే చివరి తేదీ సమయము	09-06-2025	మధ్యాహ్నం 3.00 గంటలకు
4	టెక్నికల్ సాంకేతిక బిడ్స్‌ను ఓపెనింగ్ తేదీ మరియు సమయము	10-06-2025	ఉదయం 11.00 గంటలకు
5	ఫైనాన్షియల్ ఆర్థిక బిడ్స్‌ను ఓపెనింగ్ తేదీ మరియు సమయము	12-06-2025	ఉదయము 11 గంటలకు

పూర్తి వివరాలు మరియు టెండర్ ఫారం పొందుటకు గాను (https://apeprocurement.gov.in) నందు వివరములు పొందగలరు ఎటువంటి కారణం తెలుపకుండా ఈ టెండర్లను పూర్తిగా గాని పాక్షికంగా గాని రద్దు చేయుటకు తిరస్కరించుటకు మరియు కొత్తగా టెండలు పిలుచుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎక్స్ అఫీషియో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫల సంస్థ ప్రకాశం వారికి పూర్తి అధికారం కలదని తెలియజేయడమైనది.

జాయింట్ కలెక్టర్ &
పదవీ రీత్యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, ఒంగోలు

వేసవి...
వికాసానికి పునాది

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులు విజయవంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రంథ పాలకులు రాలు ప్రసన్న కుమారి మాట్లాడుతూ అందరికి సమానంగా ఉండే ఆస్తిఏదైనా ఉంది అంటే అది సమయం మాత్రమే కాలాన్ని వృధా చేయకుండా విని యోగించుకుంటారో వారు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారు అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు ఉదయం 8:00 గంటల నుండి 11 గంటలవరకు జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులకు హాజరై గురువారం నాడు స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ నీతి కథలు చదివి వినిపించటం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి నిత్యసాయి ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

24న జీ తెలుగు అప్సర అవార్డ్స్

విశాలాంధ్ర-ఒంగోలు : వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవ ంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ నెల 24 వ తేదీ సాయం త్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని గుమ్మల కర్ర గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్ల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధి హామీ పనికి వచ్చే వారి హాజరు శాతం పెంచాలని తెలిపారు. పనికిరాని వారికి హాజరు వేస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈసీజీ సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దాతల సహకారంతో ఈసీజీ సేవలు అందుబాటులోకి రానున్నట్లు వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మారళ్ళ గ్రామానికి చెందిన దిరిశాల సుబ్బిరామిరెడ్డి, అంజమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు బ్రహ్మ రెడ్డి, మాధవి వారి నాన్నగారి జ్ఞాపకార్థం 30 వేల రూపాయలు విలువగల ఈసీజీ మిషన్‌ను ఆరోగ్య కేంద్రానికి అందజేశారు. మారెళ్ళకు చుట్టుపక్కల గ్రామాలైన నాయుడుపాలెం, సుంకర వారి పాలెం, నూజిలపల్లి, గంగన్న పాలెం, బట్లపల్లి, పూరి మెట్ల, ముక్కినేని వారి పాలెం, జమ్మలమడక, భీమవరం, ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం, తమ్మలూరు. ఈదర, బొప్పుడివారి పాలెం, గ్రామాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే లక్ష్యంగా జరుగుతుందన్నారు. ఎవరికైనా గుండె సంబంధిత వ్యాధులు ఉన్నట్లయితే వచ్చి పరీక్ష చేయించుకోవాలని వైద్యాధికారి తెలిపారు. గ్రామం మీద మమకారంతో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా అందించడం దాతల సహకారం మరో లేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కేవీ రాజు, సిహెచ్ నాగేశ్వరరావు, కే ఆనంద్, కే సుబ్బమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి

విశాలాంధ్ర - తాళ్లూరు: మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తూర్పుగంగవరం, విఠలాపురం, మాధవరం , బొద్దికూర పాడు , బెల్లం కొండ వారి పాలెం, సోమవరప్పాడు లతో పాటు పలు దేవాలయాల్లో ఉభయ దాతల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. తూర్పుగంగవరం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు.

ముద్ర రుణాల అందజేత

విశాలాంధ్ర-చీరాల రూరల్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముద్ర లోన్ లబ్ధిదారులు 66 సభ్యులకు రూ. 96,75,000 శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. హ్యాండ్లూమ్స్ ఏడి నాగమల్లేశ్వరరావు బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, ఏపిఎం కె మధుసూదన్ రావు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్‌రావు, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

హనుమ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : శ్రీ హనుమాన్ జన్మదిన వేడుకలు చీరాలలో ఘనంగా నిర్వహించారు. చీరాల బోస్ నగర్‌లో కొలువై ఉన్న శ్రీ పోలిమేర వీరాంజనేయ స్వామి వారి ఎనిమిదవ వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. సన్నాయి, కేరళీయ డప్పు, కనక తప్పెట్ల వాయిద్యాల మధ్య దీప హారతులతో, సువాసినిల కేరింతలతో శ్రీరామ్, శ్రీ హనుమాన్ విగ్రహాలతో, జై శ్రీ రామ్ నినాదాలతో, హోరెత్తించారు. విశ్వ హిందూ పరిషత్ సభ్యులు, భక్తులు, మహిళలు, యువత, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కావించారు. హనుమాన్ జన్మదినం సందర్భంగా చీరాల మండలం ఈపురుపాలెం గ్రామం లో హనుమాన్ గుడిలో చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నసంతర్పణలో పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన వికాసాలు

విశాలాంధ్ర-సంతమాగులూరు : వేల పుస్తకాలు ఒకేచోట నిక్షిప్తమై, పిల్లలు, నిరుద్యోగులకు జ్ఞానం పెంపొందించి ఉన్నతస్థాయిలో నిలబెడుతున్న గ్రంథాలయాలు విజ్ఞాన వికాసాలుగా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 21వ రోజు 16మంది బాలబాలికలు హాజరయ్యారు. లైబ్రేరియన్ పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు పద్యాలపై అవగాహన కల్పించారు.

రాతి ముఖ మండపం దాతలకు సత్కారం

విశాలాంధ్ర-అద్దంకి : సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండప నిర్మాణానికి అధిక మొత్తంలో విరాళాలు అందజేసిన దాతలు నల్లమలపు విజయభాస్కర రెడ్డి ధర్మపత్ని శ్రీదేవి, కాట్రగడ్డ అనిల్ కుమార్ ధర్మపత్ని శ్రీవిద్య దంపతులను గురువారం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ తిమ్మ నాయుడు ఘనంగా సత్కరించారు. స్వామివారి చిత్రపటాలు అందజేసి శాలు వాతో సత్కరించారు. ఆలయ వేద పండితులు పూజారులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి నియోజకవర్గంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించే చిరు వ్యాపారులకు సింథైట్ స్వచ్ఛంద సంస్థ మరియు గ్రీన్ కో సంస్థ ఆర్థిక సహకారంతో సమకూర్చిన తోపుడుబండ్లను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం అద్దంకిలో జరిగిన టిడిపి మినీ మహానాడు సందర్భంగా పంపిణీ చేశారు. 150 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

కళ్యాణ మండపం తొలగింపులో

లభించిన రాగి నాణెములు, యంత్రం

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థాన ఆవరణలో కల శిథిలమైన స్వామివారి కళ్యాణ మండప స్థానంలో నూతన కళ్యాణ మండపం నిర్మించుటలో భాగంగా పాత కళ్యాణ మండపం పై భాగంలో గల శిఖరంకు పూజా కార్యక్రమంలో జరిపి తొలగించుటలో భాగంగా శిఖరం క్రింద మూడు అంగుళముల రాగి యంత్రం, 1918 సంవత్సరం నాటి రాగి నాణెములు 8 లభించాయి. వీటిని నూతన కళ్యాణ మండపం నిర్మాణం జరిగిన తర్వాత విమాన గోపుర శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో పాతయంత్రం, నాణెములు నిక్షిప్తం చేయడం జరుగుతుందని ఆలయ వంశపారంపర్య అర్చక స్వామి దండిభోట్ల శ్రీనివాస శాస్త్రి తెలియపరిచారని వీటిని అర్చక స్వామికి భద్రపరచమని అప్పజెప్పడం జరిగిందని, ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిఈ సిహెచ్ శ్రీనివాసులు, ఏఈ ఏ.మధు, కాంట్రాక్టర్ ఘంటా సాంబశివరావు, విష్ణు మొలకల నాంచారయ్య, దొంతిరెడ్డి శివ నాగేందర్‌రెడ్డి, అక్కల బ్రహ్మానందరెడ్డి, ద్వారపు వెంకటేశ్వరరెడ్డి, కుంచెలశివారెడ్డి గూడవల్లి అంజిబాబు పగ్గెరాలు పాల్గొన్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి.నరసింహమూర్తి తెలిపారు.

పాఠశాలలకు క్రీడాస్థలం తప్పనిసరి

విశాలాంధ్ర-కొండపి : ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు తప్పనిసరిగా క్రీడా స్థలం ఉండాలని ఒంగోలు డిప్యూటీ డిఈఓ ఏ చంద్రమౌళీశ్వర్ తెలి పారు. స్థానిక కొండపి లోని టంగుటూరు రోడ్‌లో ఉన్న సాయిబాబా విద్యాలయాన్ని డిప్యూటీ డిఈఓ చంద్రమౌళీశ్వర్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాల రెన్యువల్‌కు సంబం ధించి సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. పాఠశాల నిర్వాహకురాలు రమాదేవితో కలిసి పాఠశాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర రిపోర్టర్‌తో మాట్లాడారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఉండాలన్నారు. ప్రధా నంగా ప్రతి పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన క్రీడా స్థలాలు తప్పని సరిగా ఉండాలన్నారు. పసులూర్లోని భోగనంపాడు లో ఉన్న విద్యానికేతన్ స్కూల్ రెన్యువల్. దస్త్రాలను సైతం పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారులు కే సురేఖ పి రామారావు పాల్గొన్నారు.

సర్ ప్లస్ టీచర్ల వివరాలు వెల్లడించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సర్ ప్లస్ టీచర్ల వివరాలు అధికారికంగా వెల్లడించ కుండా బదిలీ దరఖాస్తు చేసుకోవడం కష్టసాధ్యమని, వెంటనే అధికారులు సర్ ప్లస్ టీచర్ల వివరాలు అధికారికంగా వెల్లడించాలని ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఏ ఏ పోస్టులు రేషనలైజేషన్ అయ్యాయో అధికారులు తెలియ చేసి, గందర గోళ పరిస్థితులు చక్క దిద్దాలని వారు కోరారు.

నల్లబర్లీ పొగాకు పండించిన రైతుల వివరాలు సేకరణ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని నూజెండ్లపల్లి చిన్న మల్లవరం గ్రామాలలో నల్లబర్లి పండించిన రైతులను గుర్తించి రైతు వారి నమోదు కార్యక్ర మాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 2024-25 రబీ కాలంలో నల్ల బర్లి పొగాకు పంట సాగు చేసి ఇంకా పంటను విక్రయించని రైతుల వివరాలను రైతు సేవా కేంద్ర అధికారులు యాప్‌లో పంటసాగు వివరాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. నల్లబర్లి పంట సాగుచేసి ఇంకా అమ్మని రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఆధార్ కార్డు, పేరు, ఫోన్ నెంబరు, ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది. ఎంత నిలవ ఉన్నది. వివరాలు నమోదు చేయించుకుని పొగాకు మండేలు దగ్గర యాప్‌లో తీయించవల సిందిగా వ్యవసాయ అధికారి సూచించారు. రెండురోజుల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

నల్లబర్లీ పొగాకు నిల్వల వివరాల సేకరణలో రంగయ్య చౌదరి

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదే శాల మేరకు మండలంలోని పొగాకు రైతుల వద్ద నుంచి నల్లబర్లి పొగాకు వివ రాలను టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు నల్లపని రంగయ్య చౌదరి సేకరిస్తు న్నారు. నల్లబార్లీ పొగాకు రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అను నిత్యం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన దంతో కొనుగోలుకు ప్రభుత్వాన్ని సిద్ధం చేస్తున్న తరుణంలో ఆయన ఆదేశాల మేరకు రైతుల వద్ద బుధ వారం నాటికి ఉన్న పొగాకు ఖచ్చిత మైన నిల్వల వివరా లను సేకరించా లని తెలపడంతో గ్రామాల్లో పర్యటిస్తు న్నారు. ఈనెల 24వ తేదీన ఈ ప్రాంతానికి వస్తున్న,క్రొత్తగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులకు డేటాను అందజే సేందుకుగాను మండలంలోని ఎక్కు వగా పొగాకు నిల్వలు ఉన్న గ్రామా లలో వ్యవసాయ అధికారు లతో, రైతులతో కలిసి తిరుగుతూ రైతుల మండే లను పరిశీలించి వారి వద్ద ఉన్న పొగాకు నిల్వలను సేకరించి డేటా తయారు చేస్తున్నారు. యద్దనపూడి, పోలూరు, తణుబుద్ధి వారి పాలెం, గన్నవరం, పూనూరు, పెద్దివారిపాలెం, అనంత వరం ఇంకా మండలంలోని పొగాకు ఉన్న గ్రామాలను సందర్శించి రైతుల వద్ద ఉన్న పొగాకు నిల్వలను తయారు చేస్తున్నారు. రైతులు స్వచ్ఛందంగా తమ వద్ద ఉన్న పొగాకు నిల్వలను నిక్కచ్చిగా ప్రభుత్వ వ్యవసాయ అధికారులకు అందజేయాలని అందుకు రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నందున రైతుల అప్రమత్తం కావాలని కోరారు. రైతులు చెరుకూరు సుబ్బారావు, కొల్లా వినోద్ బాబు, వ్యవసాయ అధికారులు ఏసుబాబు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలి

విశాలాంధ్ర-కొండపి : ప్రతి ఒక్కరూ తన దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలని కొండపి మండల అభివృద్ధి అధికారి బి రామాంజనేయులు తెలిపారు. ఎన్విరా న్మెంట్ డే సందర్భంగా కొండపిలో గురువారం ఎంపీడీవో బి రామాంజనేయులు కార్యదర్శి ఉన్నాం రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వేర్ ఆర్ యులో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడు కానీ ఆపివేయాలన్నారు. అదేవిధంగా వివిధ కిరాణా షాపుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ ను వాడద్దని ప్రజలకు ప్లాస్టిక్ అందించవద్దని పర్యావరణాన్ని రక్షించాలని సూచించారు. గ్రామస్తులు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు. కొండపిలో ప్లాస్టిక్‌వాడకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో తెలిపారు.

హెల్మెట్ వాడకం తప్పనిసరి

విశాలాంధ్ర-ముండ్లమూరు : హెల్మెట్ దరిద్దాం,ప్రాణాలు కాపాడుకుందాం అని ఎస్ ఐ కే కమలాకర్ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరు లోని స్థానిక బస్టాండ్ సెంటర్లో గురు వారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. వాహనదారులు ప్రయాణ సమయాలలో వ్యక్తిగత లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన పత్రాలు బండి వెంట ఉండాలన్నారు. చిన్నారులకు వాహనాలు ఇస్తే ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే అందుకు పూర్తి బాధ్యత వాహన యజమానులదేనన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.